తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
05 మార్చి 2026
పేజీలు : 12

# బైక్ రైడర్లుగా... మైనర్లు





## పట్టించుకోని పోలీసులు

వెల్దుర్తి మార్చి 4 (జనం సాక్షి) వెల్దుర్తి మండల కేంద్రంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాల పెరుగుతున్నాయి. స్థానికంగా ప్రధాన రహదారి రోడ్డు డివైడర్ ఉన్నప్పటికీ ద్విచక్ర వాహనదారులు రెచ్చిపోతున్నారు. దీనికి తోడు మైనర్లుచిన్నారులు సైతం వాహనాలు అతి వేగంగా నడపడంతో అభాగ్యుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. గతనెల 19న స్థానికంగా గలమాడన్ కాంప్లెక్స్ ముందు బతుకుదెరువు కోసం ఓ చిరు వ్యాపారి మమ్మద్ సిద్ధికి రొట్టెలు తయారు చేసే దుకాణం పెట్టుకోగాఆరెగూడెం గ్రామానిక కానికె లక్ష్మణ్ తన ద్విచక్ర వాహనంపై ముగ్గురిని ఎక్కించుకొని అతివేగంగా ఢీకొనడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రాణ అపాయం తప్పిందని సిద్ధికి తెలిపారు. రెండు రోజుల వ్యాధిలోని మెడికల్ వ్యాపారి సిద్ధిరాములు తన దుకాణం నుండి రోడ్డుకు అటువైపుగా ఉన్న తన ఇంటికి భోజనం చేసింది వెళ్తుండగా ఎలుకపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలుడు కానికే మనికంట ద్విచక్ర వాహనం వాహనంతో దిగడంతో సిద్ధిరాములుకోమాలోకి వెళ్లి 11 రోజులకు మృతి చెందారు. మిగతా 4లో..

# టిపిసిసి కోఆర్డినేటర్ దారా భాస్కర్ అరెస్ట్




జడ్చర్ల, మార్చి 4: జడ్చర్లలో నవాబుపేట మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, టిపిసిసి కోఆర్డినేటర్ దారా భాస్కర్‌ను పోలీసులు బుధవారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే సోదరుడు తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపిస్తూ, ఈ కేసులపై తనకు ఎమ్మెల్యే సోదరుడి మధ్య ఉన్న వివాదంపై క్లుప్తంగా వివరించేందుకు దారా భాస్కర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ముందుగానే ప్రకటించారు. అయితే సమావేశం ప్రారంభం కాకముందే, శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులు సమావేశానికి ముందే ఆయనను క్యాంప్ ఆఫీస్ గేటు వద్దే అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై దారా భాస్కర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

# ఉత్సాహంగా... హోళీ


మిగతా లోపలి పేజీల్లో..



# ప్రతి ఒక్కగ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : డీఎస్పీ సత్తయ్య



వట్టిపల్లి మార్చ్ 4(జనం సాక్షి): మండల కేంద్రమైన వట్టిపల్లిలో బుధవారం నాడు నిర్వహించిన మండలంలోని గ్రామ సర్పంచులు ఆధ్వర్యంలో సిసి కెమెరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా డిఎస్పి సత్తయ్య హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సీసీ కెమెరాలు ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. సీసీ కెమెరాలు గ్రామానికి ఎంతో రక్షణగా గ్రామంలోని ఎన్నో సమస్యలను హరి కట్టగలుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ అనిల్ టిపిసిసి వైస్ చైర్మన్ సంగమేశ్వర్ ఎస్ఐ లవ కుమార్  వరం చైర్మన్ కచూర్ రావు మాజీ వరం చైర్మన్ వీరారెడ్డి రమేష్ జోషి రామిరెడ్డి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్‌ను కలిసిన జిల్లా అదనపు ఎస్పీ

మెదక్ మార్చి 4 (జనం సాక్షి) : మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రతిమా సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి కృషి

## టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూర్, మార్చి 4 (జనం సాక్షి) గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు.బుధవారం నంగునూర్ లో విలేకరుల మాట్లాడుతూ మండలం లో 11 గ్రామాలకు ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి కృషి తో 1.40 ఒక్క కోటి నలభై లక్షల రూపాయలు సీసీ రోడ్డు మోరీల కోసం మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే లేకున్నా,ప్రభుత్వం లోటు బడిజెట్ ఉండి కూడ అభివృద్ధినీ పరుగులు పెట్టిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదని ప్రశంశించారు. ఇట్టి నిధుల మంజూరు కి కృషి చేసిన మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమాంతారావుకి మిగతా 4లో..



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

అలంపూర్ మార్చి 4(జనం సాక్షి)

అలంపూర్. నియోజకవర్గంలో ఐజా మున్సిపాలిటీలో బుధవారం శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఐజలో "" సెల్ఫ్ గవర్నమెంట్ డే"" సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించడం జరిగింది. ఇందులో విద్యార్థులు పాఠశాలలో విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్కూలు యాజమాన్యం కరస్పాండెంట్ మల్లికార్జున్ హెడ్మాస్టర్ సుజాత నూతన టీచర్లను అభినందిస్తూ ప్రోత్సహించడం జరిగింది. వివిధ పాత్రలో. కలెక్టర్ పాత్రగా బి.సౌమ్య, డీ.ఈ.వో రవీంద్ర, ఎం.ఈ.ఓ.గా త్రివేణి, కరస్పాండెంట్‌గా మునవర్, హెడ్మాస్టర్‌గా జ్యోతి, ఉపాధ్యాయులుగా సుచరిత, నీలాంబరి, వాణి, అరవింద్, నంద వర్ధన్, జుబేరియా, కార్తీక్, తిరుమలేష్, యుగేందర్, శివకృష్ణ, త్రివేణి, కీర్తి, స్వాతి, ఐశ్వర్య, వరుణ్, లీల, ఉమా, మధు శ్రీకాంత్, అవినాష్, తరుణ్ కుమార్, ఉల్లిగప్ప, వంశీశ్వర్, దీక్షిత్, ఊహ, ఎస్ దని, రక్షిత, ధరంజి,వ్యాయామ ఉపాధ్యాయుడిగా శివకృష్ణ, శ్రీకాంత్, శివరాజు, పాల్గొన్నారు.

## వడ దెబ్బ బారిన పడకుండా రక్షించుకోండి

– ఏఎన్ఎం .. జి శ్యామల




అలంపూర్ మార్చి 4 (జనం సాక్షి) : ఐజ మండల పరిధిలో.. బుధవారం బింగి దొడ్డి గ్రామంలో. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గారి ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆరిఫ్ ఉద్దీన్ సారథ్యంలో బింగి దొడ్డి గ్రామ ఏఎంఎం జి.శ్యామల, ఆశ వర్కర్స్ బి.రాములమ్మ బి.రేణుక ఆర్.సుజాత ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు వడ దెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు ఆట పాటలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమా నికి జిల్లా ప్రభుత్వ కళాకారుల అధ్యక్షులు రాహుల్, హజరత్, భూపతి, స్వామి, కేశవులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## చెరువులో పడి గురుకుల విద్యార్థి గల్లంతు

– రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు



అయిజ మార్చి 4(జనం సాక్షి) : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో చదువుతున్న రాజు అనే విద్యార్థి ఫరూక్ నగర్ మండలం రాయికల్ శివారులో ఉన్న చెరువులో ఈత కొట్టడానికి వెళ్లి గల్లంతయ్యాడు గద్వాల జిల్లా ఐజ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజు షాద్ నగర్ పరిధిలోని నేషనల్ హైవే పక్కకు ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల వసతి గృహంలో చదువును కొనసాగిస్తున్నాడు మంగళవారం నాడు హోలీ సందర్భంగా సెలవు ఉండడంతో నలుగురు విద్యార్థులతో కలిసి చెరువులో ఈత కొట్టడానికి వెళ్లిన రాజు మధ్యాహ్నం నుండి ఇప్పటివరకు బయటకు రాలేదు. దీంతో పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించే ప్రయత్నం చేస్తున్నారు.

# ఖేలో ఇండియాలో ప్రతిభ

మాగానూర్ (జనం సాక్షి):
ఈనెల 1న బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డ్ సెంట్రల్ గ్రౌండ్లో జరిగిన అస్మిత ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 272 మంది సైకిల్ రైడర్స్‌లో పాల్గొనగా, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా నుండి మాగనూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరడగం బాలికల కే. శివలక్ష్మి, యు .చందన, డి. కీర్తి, ఎం .చంద్రకళ 10 కిలో మీటర్ల రోడ్డు స్పీడ్ పోటీలలో పాల్గొని, నారీశక్తిని చాటి మెడల్స్ ,ప్రశంస పత్రాలు పొందినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఏ. శ్రీవాణి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా సైకిలింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన సైకలింగ్ రైడర్స్ శివలక్ష్మి, కీర్తి, చందన, చంద్ర కళలను , అందుకు కృషి చేసిన పిడి శ్రీవాణిని ఈ నెల 4 న పాఠశాలలో జిల్లా కార్యదర్శి బి.గోపాలం మెడల్స్ ప్రశంసా పత్రములను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ సందర్భాలలో పాఠశాల హెచ్ఎం రాజేష్, మాట్లాడుతూ రిటైర్మెంట్ తర్వాత కూడా బి.గోపాలం క్రీడలకు సేవలు అందించడం అభినందనీయమని, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. పిడి శ్రీవాణి మాట్లాడుతూ నేను పిఈటి ఉద్యోగం సంపాదిం చడానికి ముఖ్య కారకుడు బి.గోపాలం సార్ అని ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్, దుబ్బన్న ,శ్రీనివాసులు, బలరాం, సౌమ్య , రత్నమాల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లను సన్మానించిన మాజీ కౌన్సిలర్ రాజు నారాయణ



**అయిజ, అలంపూర్ మార్చి 4 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో బుధవారం ఐజ మున్సిపాలిటీ.. చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి.. ఎస్ మద్దిలేటి. శిక్ష వలి ఆచారి నూ గెలుపొందిన కౌన్సిలర్లను సన్మానించిన మాజీ కౌన్సిలర్ రాజు, నారాయణ.

## పల్లె దవాఖాననూ ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ మార్చి 4 (జనం సాక్షి): మనపాడు మండలం జల్లాపూర్ గ్రామంలో పల్లె దవాఖానను ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ నందని, డిఎంహెచ్ఓ సంధ్య , వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు.లక్కిరెడ్డి కర్ణసింహ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సామాన్యుడిగా మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్ర నాథ్ కుమారుడు

**మాజీ డిజిపి పుట్టపాగ రవీంద్ర నాథ్**

నాగర్ కర్నూల్, మార్చి 4 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ ఒక సామాన్యుడిలా టీ తాగుతున్న మాజీ డిజిపి పుట్టపాద రవీంద్రనాథ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబిసి జాతీయ అధ్యక్షులు జెట్టి ధర్మరాజు ఇద్దరు కలిసి వారి బాల్య విషయాలను ఆప్యాయతంగా చర్చించు కోని. ధర్మరాజును సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నీవు చేస్తున్న సేవ మంచిదని అన్నారు. నాన్న చనిపోయినప్పుడు ముందుండి మా నాన్నగారి దహన సంస్కారాలు నిర్వహి ంచడంలో మంచి పాత్ర పోషించావు. అందుకే నాన్నగారి ఆశీస్సులు నీకు ఎప్పుడు తప్పక ఉంటాయి అన్నారు. ఇంకా ముందుకు సాగు అని మాజీ డిజిపి పుట్టపాగ రవీంద్ర నాథ్, జెట్టి ధర్మరాజు కీ కితాబు ఇచ్చారు.



## బస్సులో ఇంటి దస్తవేజులు పోగొట్టుకున్న తిరుపతయ్య



ఖిల్లా ఘనపురం, 4 మార్చ్, (జనం సాక్షి): ఖిల్లా ఘనపురం మండల కేంద్రానికి చెందిన కుంచరపు తిరుపతయ్య అనే వ్యక్తి మహబూబ్ నగర్ బాలాజీ నగర్‌లో ఉన్న తన ఇంటి స్థలం రిజిస్టర్ అసలు దస్తవేజులు తన వెంట తీసుకొని బుధవారం ఉదయం ఘనపురం నుండి మహబూబ్ నగర్ వెళ్లే ఆర్టీసీ టీ. ఎస్.320024 నెంబర్ గల బస్సులో వెళు తుండగా మహబూబ్ నగర్ బాలాజీ నగర్ లో బస్సు దిగే సమయంలో దస్తవేజుల ఉన్న కవర్ మరచి నాడు తన ఇంటి స్థలం దగ్గరకు వెళ్లి చూసుకునే సరికి దస్తవేజుల కవర్ గుర్తుకు వచ్చి వెంబడే మహబూబ్ నగర్ ఆర్టీసీ బస్టాండ్ కి వెళ్లి బస్సులో చూడగా దస్త వేజుల కవర్ కనిపించక పోవడం జరిగింది. ఈ విషయాన్నీ బస్సు కాండక్టర్ అడుగగా బస్సులో ఎలాంటి కవర్ కనిపించలేదు అని అన్నారని కావున ఎవరికైనా ఇంటి స్థలం దస్తవేజుల దొరికితే మాకు సంప్రదించి ఇవ్వాలని కొరరు సంప్రదించవలసిన సెల్ నెంబర్ 7036154806 స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా తిరుపతయ్య తెలిపారు.

# గజగట్లపల్లిలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం



చిన్న శంకరం పేట మార్చి 4 ( జనం సాక్షి) ప్రాథమిక పాఠశాల గజగట్లపల్లి నందు విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నాము. ఈ సందర్బంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి, విద్యార్థులకు పాఠాలు భోదించారు. ఈ కార్యక్రమం పాఠశాల అంతా పండుగ వాతావరణంలో ఎంతో అట్టహాసంగా విజయవంతంగా జరిగింది. నేటి కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా దేవరాజ్, మండల విద్యాధికారిగా హర్షిత్, జిల్లా విద్యాధికారిగా కృష్ణవేణి, జిల్లా కలెక్టర్ గా ఆశ్రీత,ఉపాధ్యాయులుగా,కావేరి, శరణ్య, అర్శిక, తేజశ్విని, హర్షిత, వర్షిత్ కుమార్, అఖిల్ కుమార్, సాత్విక్, శివప్రసాద్ యశ్వంత్ గౌడ్, లు వ్యవహారించారు. అలాగే విద్యార్థుల యొక్క లంచ్ ముగిశాక జరిగిన సభా కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమంటోలు, బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ స్వయంపాలన దినోత్సవం పురస్కరించుకొని,నేడు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ. గాలయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంత విశిష్టమైనదో వారికి అర్థం చేయించడం జరిగింది. అలాగే నూతనంగా ఎన్నికైన విద్యార్థిని ఉపాధ్యాయులు వారు పోషించిన ఉపాధ్యాయ వృత్తి పాత్రలకు సంబంధించి అనుభవపూర్వకంగా తెలుసుకోవడం వల్ల ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సాధక బాధకాల గురించి మాట్లాడుతూ క్లాస్ రూమ్ లో వారు పడ్డ అనుభవాల గురించి మాట్లాడుతూ ఉపాధ్యాయుల యొక్క విలువలను తెలుసుకున్నాము అని చెప్తూ ఎమోషనల్ కావడం జరిగింది. ఈ విధంగా ఎంతో ఆనందదాయకమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. గాలయ్య, సహోపాధ్యాయులు ఖ. రమేష్, వీ. కవిత ,గ్రామ సర్పంచ్ బండారు నాగభూషణం, ఉపసర్పంచ్ బర్మల రాజు,కమిటీ చైర్మన్ తుమ్మల రాణి పాల్గొన్నారు.

# రంగుల కేళి.. హోలీ



### జడ్చర్ల మండలంతో పాటు మున్సిపాలిటీలో ఘనంగా వేడుకలు

జడ్చర్ల, మార్చి 4 (జనంసాక్షి): వసంత కాలపు రాకను చాటుతూ, స్నేహానురాగాల కలయికగా జరుపుకునే హోలీ పండుగ బుధవారం జడ్చర్ల మండలంతో పాటు మున్సిపాలిటీ పరిధిలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. హోలీ రంగుల పండుగను పురస్కరించుకొని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కులమతాలకు అతీతంగా, చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కూడళ్లు, కాలనీలు రంగురంగుల గులాల్‌తో నిండిపోయాయి. ఉదయం నుండే యువత, పిల్లలు బృందాలుగా ఏర్పడి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో హోలీ వేడుకలు సంప్రదాయబద్ధంగా సాగాయి. మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు సైతం ఉత్సాహంగా పాల్గొని జానపద పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. స్థానిక నాయకులు ప్రజలతో కలిసి రంగులు పూసుకుని అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. రసాయన రంగుల కంటే సహజసిద్ధమైన రంగులకే ప్రజలు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల పర్యావరణ ప్రేమికులు హర్షం వ్యక్తం చేశారు.







### హోలీలో చిన్నారుల హంగామా..



మహమ్మదాబాద్,మార్చి 4జనంసాక్షి : హోలీ పండగలను పురస్కరించుకొని,మండల పరిధిలో మహమ్మదాబాద్, నంచర్ల, గాధిర్యాల్, చౌదర్పల్లి,మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామ పెద్దలు నాయకులు యువకులు చిన్నారులతో,కలిసి హోలీ పండగ సందర్భంగా,ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ..ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ డబ్బుల చాప్పులతో ఈపండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా గాధిర్యాల్ గ్రామంలో చిన్నారుల ఆనందానికి అంతులేకపోయింది. చిన్నారులు ఒకరికొకరు రంగులు రుద్దుకుంటూ..కేరింతలతో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామం పెద్దలు యువకులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**పెంట్లవెల్లి** మండల కేంద్రంలో హోలీ సంబరాలను ఉత్సాహబరిత వాతావరణంలో నిర్వహించుకోవడం జరిగింది.

## రామచంద్రపురంలో ఘనంగా హోలీ వేడుకలు..

రామచంద్రాపురం,మార్చి 4(జనం సాక్షి) రామచంద్రపురం డివిజన్ పరిధిలోని రామ చంద్రారెడ్డి నగర్ కాలనీలో ఈరోజు హోలీ పండుగను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ నివాసంలో కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానులు, కాలనీ వాసులు పాల్గొని రంగుల హోలీ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ఆమె నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ, శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ హోలీ సంబరాలు నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ హోలీ పండుగ సోదరభావం, ఐక్యత, ఆనందానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలు పెంపొందాలని, ద్వేషాలను దూరం చేసి స్నేహబంధాలను బలపరచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారికి స్వీట్లు పంచి పండుగను మరింత మధురంగా మార్చారు.
స్థానిక ప్రజలు పుష్పనగేష్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు.




### హోలీ ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ



నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 4(జనం సాక్షి) :హోలీ పండుగ ఉత్సవాల్లో బుధవారం నారాయణపేట జిల్లా ఎస్పీ వినీత్ ఉత్సాహంగా పాల్గొన్నారు.హోలీ పండుగ సందర్భంగా ఇస్కాన్ (హరే రామ హరే కృష్ణ) పూజారి అడ్మిడ్ నరసింహ దాస్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ ను మర్యాదపూర్వకం గా కలసి, కలర్‌తో బొట్టు పెట్టి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.ఎస్పీ పూజారికి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ పండుగను జరుపుకుంటా మని హోలీ పండుగను శాంతి, సామరస్యాల ప్రతీకగా భావించి ప్రతి ఒక్కరూ ఆనం దంగా, సురక్షితంగా జరుపు కోవాలని సూచించారు.సహజ సిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, రసాయనిక రంగులను దూరంగా ఉంచాలని తెలిపారు. పండుగ సంద ర్భంగా ఎవరూ అనవ సరంగా ఇబ్బందులకు గురికాకుండా పరస్పర గౌరవంతో వ్యవ హరించాలని కోరారు.

### ఘనంగా హోలీ పండుగ వేడుకలు



వెల్దుర్తి మార్చి 4 జనం సాక్షి ప్రభంజనం
వెల్దుర్తి ఉమ్మడి మండలంలోని స్టేషన్ మాసాయిపేట వెల్దుర్తి మంగళపర్తి మానేపల్లి యశ్వంత్ రావు పేట మన్నె వారి జలాల్పూర్ గ్రామాల్లో బుధవారం హోలీ పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా రంగులను పూసుకుని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్టేషన్ మాసాయిపేట లో జరిగిన హోలీ పండుగలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొని ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ అందరి పండుగని ఈ పండుగను కులమతాలకత్తితంగా జరుపుకుంటారని తెలిపారు.

## చెడుపై మంచికి జయం.. భారతీయ సంస్కృతికి సజీవ ప్రతిబింబం హోలీ

**జీడిపల్లి సర్పంచ్ కెంచ ఆంజనేయులు**
**జీడిపల్లిలో ఘనంగా హోలీ వేడుకలు**

కల్వకుర్తిరూరల్,మార్చ్04,(జనంసాక్షి): భారతీయ సంస్కృతిలో పండుగలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కావని అవి మన ఆత్మను ఆచారాలను తీర్చిదిద్దే ఆధ్యాత్మిక పాఠాలుగా నిలుస్తాయని జీడిపల్లి సర్పంచ్ కెంచ ఆంజ నేయులు అన్నారు. బుధవారం కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామంలో హోలీ వేడుకలు ఘనంగా జరిపారు. జీడిపల్లి గ్రామ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూరంగులు చల్లుకు ంటూ సంబరాలు జరుపుకొంటున్నారని, ఇదీ మనకున్న బలం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కుంబర్తి రామకృష్ణ,ఈ శేఖర్,ఎం భాస్కర్, ముజాఫర్,ఎండి సాదిక్,కే రామస్వామి,కె జగదీశ్వర్,కే శ్రీశైలం,టి శేఖర్ రెడ్డి,ఎల్ గణేష్ చారి,ఎం బందిగయ్య,అరవింద్గౌడ్,సుధాకర్,ప్రవీణ్, దినేష్,ఆనంద్ ఎల్ శ్రీధర్ ఆచారి, రమేష్ గౌడ్,పి బాలరాజు గౌడ్,పి వెంకటేష్ గౌడ్,పి నిరంజన్ గౌడ్,పి శేఖర్ గౌడ్,డి చంద్రయ్య,డి శ్రీనివాసులు,డి నరసింహ,డి రాజు,డి శ్రీనివాసులు,కే తిరుపతయ్య,ఎం అయోధ్య,ఎం విష్ణు,కే శ్రీకాంత్,కే రాములు,జి జగన్,జి విక్రం,జి మహేష్,జి నరేష్,జి వెంకటయ్య,జి వేణు,టీ సంపత్ రెడ్డి,కే యాదిరెడ్డి,కె మన్యంరెడ్డి,ఏ అర్జున్,ఉల్వర మల్లేష్,కొత్తూరు భీమయ్య,కొత్తూరు పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.





## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

– పాల్గొన్న సర్పంచ్ శేఖర్ యాదవ్

ఊర్కొండ, మార్చి 04, ( జనం సాక్షి ) : గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కీలకం అని జకినాలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్ అన్నారు.మండలంలోని జకినాల పల్లి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులు తమ సమావే శాలను నిర్వహించుటకు , తమ కార్యకలాపాలను సొంత భవనంలో నిర్వహించుకోవడం వల్ల ఆర్థిక, సామాజిక సాధికారత మరింత మెరుగుపడుతుందనీ,గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉంది, ఈ భవనం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజశేఖర్ , పంచాయతీ కార్యదర్శి ముస్తఫా, వార్డు సభ్యులు శారదమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు మమత , గ్రామస్తులు రఘుమారెడ్డి, నరేందర్, నరేష్, ఇదం గౌడ్,గౌస్,గ్రామ యువకులు, మహిళా సంఘం సభ్యులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి కృషి

నియోజకవర్గం ఇంచార్జి పూజాల హరికృష్ణ కి మండల కాంగ్రెస్ నాయకులు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.నిధులుమంజూరైనా గ్రామాలు సంతోష్ నగర్ కు 5,లక్షలు,అప్పలయి చెరువు కు 5,లక్షలు,జేపీ తండా కు 5,లక్షలు నర్మెట గ్రామానికి 5,లక్షలుదగర్గాపల్లి కి 5,లక్షలుమైసంపల్లి కి 5,లక్షలు,నంగునూర్ కు 10,లక్షలు, ఖానాపూర్ కు 10 లక్షలు రాంపూర్ గ్రామానికి 30 లక్షలు ,నాగరాజు పల్లిగ్రామానికి30లక్షలు,రాజగోపాల్ పేట గ్రామనికి30 లక్షలు నిధులు మంజూరుఅయ్యాయానిపేర్కొన్నారు.

## ద్విచక్ర వాహనాలను నడుపుతున్న మైనర్లు



అయినప్పటికీ మైనర్లు యువకులు స్థానికంగ గలఅన్ని ప్రధాన రహ దారుల గుండా అతివేగంగా వాహనాలు నడుపుతున్న పోలీసులు పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. స్థానికంగా లా అండ్ ఆర్డర్ తప్పిందని ఇలాగైతేమరిన్ని ప్రమాదం జరిగి అమాయకుల ప్రాణాలు గాలిలో కలుస్తాయని పలువురు మండిపడుతున్నారు. వాహనాలు నడిపే వయసు అనుభవం లేని లేనివారి కొందరు ఎలాంటి లైసెన్సులు లేనివారు మరికొందరు వాహనాలునుఇష్టరాజ్యాంగ నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు తెలిపారు.( గామంలో ప్రధాన రహదారిలో కొన్నిచోట్ల ప్రమాదాల నివారణకు స్పీడ్ బేకర్లు వేయాలని పంచాయతీ అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోనియువకులు కొందరు మద్యం కాకుండా ఇతర మత్తు పదార్థాలను సేవించి ఈ ప్రమాదాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టాల్సిన అవసరం సంబంధిత శాఖలకు ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మల్దకల్ మార్చి 4(జనంసాక్షి) మండల పరిధిలోని మద్దెలబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థిలే ఉపాధ్యాయులైన వేళ స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్టాలిన్, డీఈవో శైలజ,ఎంఈఓ పాండు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టెమ్మ విద్యార్థులు వివిధ ఉపాధ్యాయులుగా తరగతుల గదుల్లో చక్కటి విద్యాబోధన చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుక, ఉపాధ్యాయులు గోవిందు, రమేష్ ,ఈరన్న,మునెప్ప, అమూల్య, లలిత,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం

శ్రీరంగాపూర్ మార్చి 4 జనం సాక్షి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు సందర్భంగా దేవాలయ ధర్మకర్త కృష్ణ దేవరావు, వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ఈ రథోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రథోత్స వానికి చుట్టుపక్కల ఉన్న భక్తులు, అధిక సంఖ్య పాల్గొన్నారు. ఈ రథోత్సవం నుండి జాతర సుమారు 15 రోజులు కొనసాగుతుంది. ఈ జాతరలో అనేక రకములైన గుడారాలు ఏర్పాటు కావడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాలీబాల్ సేవా సంస్థ వారు తాగునీరును ప్రజలకు స్వచ్ఛందంగా అందించారు. శ్రీరంగాపూర్ సేవా సంస్థ వారు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి మాట్లాడుతూ శ్రీరంగాపూర్ మండల కేంద్రాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభివృద్ధి పనులు చేపడతానని పేర్కొన్నారు.

బిరూ. 32 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంబి శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంతో పాటు, రహదారులు వసతి గృహాలు, రంగసముద్రాన్ని అభివృద్ధి పరిచి బోటింగ్ ఏర్పాటు చేసేందుకు, రంగసముద్ర నుంచి వచ్చే వరద వలన పంట కాలువలు కోసుకుపోకుండా ఉండేందుకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శ్రీ రంగనాయక



స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం బుధవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , వనపర్తి రాజవంశీయులు రాజా కృష్ణదేవరావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయంలో నుంచి పల్లకిలో ఊరేగింపుగా రథం వద్దకు చేర్చారు. అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీరంగాపురం గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని,ఎంతో చరిత్ర కలిగిన ఈ ప్రాంతాన్ని రూ 5 కోట్లతో టూరిజం హబ్బుగా మార్చనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.రూ. 2 కోట్ల రూపాయలతో ఆలయానికి సంబంధించిన ప్రధాన రహదారిని బాగు చేయనున్నట్లు ఆయన తెలిపారు. 1 కోటి 50 లక్షల రూపాయలతో అతిథి గృహాలను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

రూ. 24 కోట్ల రూపాయలతో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో శ్రీ రంగనాయక సముద్ర వెనకాల ఉన్న పంట పొలాలలోని కాలువలను బలోపేతం చేసేందుకు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి యాదవ్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి , పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు బి.శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి రాజేందర్ ప్రసాద్ యాదవ్, ఎస్.సురేందర్ గౌడ్ , రంజిత్, వెంకటేష్ సాగర్ ,శ్రీరంగపురం మండల నాయకులు శ్రీహరి రాజు, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు : అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి**

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 4(జనం సాక్షి):జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తారని, 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న కార్య క్రమాలపై బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణిందర్ రెడ్డి వివరించారు.బుధవారం కలెక్టరేట్ విసి హాల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు జరిగే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. ఈనెల 6 నుండి 15 వరకు అన్ని మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలలో శానిటేషన్ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమాలకు నిర్వహణపై కమిషనర్ చైర్మన్ వైస్ చైర్మన్, సర్పంచ్ ,కౌన్సిలర్లు పాల్గొంటారని తెలిపారు. అలాగే ఫైల్స్ డిస్పోజల్ ఫైల్స్ క్లియరెన్స్ చేయాలన్నారు. మార్చ్ 16 నుండి 31 వరకు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలన్నారు. జూన్ 2 వరకు ఇందిరమ్మ గృహ ప్రవేశాలు పూర్తి చేయాల న్నారు. ప్రతి మండలంలో ఒక మోడల్ హౌస్ నిర్మించాల న్నారు.విద్యుత్ శాఖ వారు సోలార్ ఎనర్జి కార్యాలయా లలో స్కూళ్లలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. పోలీసు రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్, అలైవ్





కార్యక్రమాలు ఏప్రిల్ 13 నుండి 18 వరకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు. సంక్షేమ శాఖ వారు ఏప్రిల్ 20 నుండి 24 వరకు వారి కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ వారు నాలుగు మే నుండి 9 వరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఇతర పనులను చూడాలన్నారు. సంక్షేమ శాఖ మహిళలు అంగన్వాడి తదితర కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలె క్టర్ రెవిన్యూ శ్రీను జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌తో ఇబ్బందులు

అయిజ జనంసాక్షి : మారని ప్రజానికం ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆర్టీసీ డ్రైవర్లు. దినదిన అభివృద్ధి చెందుతున్న అయిజ పట్టణశే. ట్రాఫిక్ రూల్స్ పై ప్రతినిత్యం పోలీసులు ఎంత అవగాహన కల్పించినా, మారని ప్రజానీకం. ప్రతినిత్యం కర్ణాటక, రాయలసీమ, తెలంగాణలో పలు రూట్లలో ఆర్టీసీ ప్రజా అవసరాల నిమిత్తం బస్సులను నడుపుతుంది. దీంతోపాటు కర్ణాటక బస్సులు, ఆంధ్రప్రదేశ్ చెందిన ఆర్టీసీ బస్సులు, అయిజ మీదుగా రాయచూరు, కర్నూల్, ఇటు మంత్రాలయం ఆదోని బళ్ళారి, నిరంతర బస్సు సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రాంతాల గుండా ప్రయాణం కొనసాగిస్తుంటారు. ఐజ బస్టాండ్ ముఖద్వారం ముందు బస్సులు లోపలికి వెళ్ళేటప్పుడు బయటికి వచ్చేటప్పుడు, ఆర్టీసీ డ్రైవర్లు నిరంతరంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ద్విచక్ర వాహనదారులు, తోపుడుబండ్లు, ఇబ్బందులు కలిగిస్తూ, ప్రయాణికులకు విసుగు తెప్పిస్తున్నారు. దీనిపై ఆర్టీసీ అధికారులు, పోలీసులు, నిరంతర పర్యవేక్షణ ఉంటే ట్రాఫిక్ నియంత్రణ ఇబ్బందులు తొలుగుతాయని ప్రజలు కోరుతున్నారు.



# ఘనంగా హోలీ వేడుకలు



**హోలీ సంబరాల్లో జగ్గారెడ్డి స్నేహితులతో స్టెప్పులు**

పండుగలకు కేరాఫ్ జగ్గారెడ్డి

ంగారెడ్డి టౌన్ మార్చి 04 (జనం సాక్షి) హోలీ పండుగ పురస్కరించుకొని సంగారెడ్డి పాత బస్టాండ్ రామ్ మందిర్ కమాన్ వద్ద భారీగా హోలీ సంబరాలు స్నేహితులతో స్టెప్పులు వేసి హోలీ సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు.

పండుగలకు కేరాఫ్ జగ్గారెడ్డి ఏ పండుగలైనను ఘనంగా నిర్వహించే జగ్గారెడ్డి హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. వివిధ వార్డులలో తిరిగి హోలీ పండుగ సంబరాలు నిర్వహించారు సంబ రాలను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. సంతోషంగా కూలి పండుగలు జరుపుకోవాలని ఆయన కోరారు. చిన్ననాటి స్నేహితులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఉల్లాసంగాజడ్జిలు,న్యాయవాదుల హోలీ సంబరాలు**



నారాయణపేట మార్చి 4(జనం సాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు,సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్ , ఎ డీజే లకు శుభాకాంక్షలు తెలిపి రంగులు పోశారు.అలాగే జడ్జిలు న్యాయవాదులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం న్యాయవాదులు నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకుని మిఠాయిలు పంచుకోన్నారు.అందరి జీవి తాల్లో వసంతం రావాలని ఆకాంక్షించారు. ఈ ఉత్సవా లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులంతా ఉత్సా హంగా పాల్గొన్నారు.

**మార్వాడిల అభివృద్ధి కి సంపూర్ణ సహకారం**





**సాంప్రదాయ రంగులతో హోలీ సంబరాలు**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్**

సంగారెడ్డి, మార్చు 04( జనం సాక్షి ) గత 50 సంవత్సరాలుగా తెలంగాణలో ఉంటూ వ్యాపారాలు కొనసాగిస్తున్న మార్వాడీల అభివృద్ధికి కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ పేర్కొన్నారు. హోలీ పునస్కరించుకొని బీరంగూడ లోని తన నివాసంలో మార్వాడీలు హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రంగులు ఒకరిపై ఒకరు వేసుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ... మార్వాడి సమాజం తమ ప్రాంతంలో 50 సంవత్సరాలుగా ఉంటూ వ్యాపారాలు చేసుకుంటూ సమాజంలో కలసి మెలసి ఉంటారని అలాంటి వారిని తమ ప్రాంత ప్రజలు గా భావించి వారి సమాజనికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈసందర్భంగా రవీందర్ గృహంలో తేనెటీ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ కుమావత్ సమాజం అధ్యక్షులు హనుమన్ లాల్ సమాజం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**రంగురంగుల రంగవల్లీలో ఆడపడుచులు**

రాజాపూర్, మార్చి 4(జనంసాక్షి) : హోలీ సంభూరాల్లో మహిళలు, చిన్నారులు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బుధవారం హోలీ సంబురాల్లు అంగరంగవైభవంగా చిన్నారులు, పెద్దలు, మహిళలు నిర్వహించారు. రంగురంగుల కలర్స్ తో , డీజే పాటల డ్యాన్స్ లతో ఎంతో ఆహ్లాదకరంగా గ్రామాల్లో హోలీ సంబురాల్లు ప్రజలు నిర్వహించుకున్నారు. రంగారెడ్డిగూడ గ్రామంలో మహిళలు చిన్నారులు ఆటపాటలతో , నృత్యాలు చేస్తూ హోలీ సంబురాలు జరుపుకున్నారు.

**12 వ వార్డులో హోలి సంబురాలు**

సదాశివాపేట, మార్చు 04 (జనం సాక్షి) పట్టణంలోని 12వ వార్డులో కౌన్సిలర్ పులిమామిడి మమత వార్డు సభ్యులతో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం 12వ వార్డులో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు మాధవి శశికళ, మాధవి, అరుణ, రాణి, అఖిల్, రాఘం అనిల్, గుణాకర్, తాలెల్మ రాము, సోమ శంకర్, అఖిల్, మనోజ్, చిన్న పాల్గొన్నారు.





## గాంధీ విగ్రహాన్ని అవమానపరిచిన దుండగులపై కఠిన చర్య తీసుకోవాలి : బిఆర్ఎస్



మెదక్ టౌన్ మార్చి 4( జనం సాక్షి) మెదక్ చౌరస్తాలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని అవమానపరిచిన దుండగులపై కఠిన చర్య తీసుకోవాలని మామిళ్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ అహింసా వాదంతో భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు అని, ఆయన విగ్రహాన్ని అవమానపరచడం భారతజాతికి అవమానం అని పేర్కొన్నారు. దేశం కోసం పోరాడిన గాంధీజీని అవమానపరిచిన గూండాలను తక్షణమే అరెస్టు చేయాలని, వారికి కఠిన శిక్ష విధించాలని మెదక్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



చిన్న శంకరంపేట మార్చ్ 4 (జనం సాక్షి) ఎంపీడీవో, కామారం తండా సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్ బుధవారం నాడు కామారం తండాలో నీ అంగన్వాడి స్కూల్ లో రికార్డులను పరిశీలించి పిల్లలకు అందించే పౌష్టిక ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల స్కూల్ లో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం నర్సరీలను, ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, ఉపాధి హామీ పనులను పర్యవేక్షించడం జరిగింది. పంచాయతీ సెక్రెటరీ స్వర్ణలత గుగులోతు నరేష్, సేనాపతి, బానోత్ మోహన్, దీ.శంకర్, రామ్జ, పీరు పాల్గొన్నారు.

## శ్రీగురుపీఠంలో విశేషపూజలు

**– ట్రస్టు చైర్మన్ శివకుమార్ గౌడ్**

శివ్వంపేట మార్చి 4 జనంసాక్షి :

దత్తాత్రేయ విశ్వగురు శ్రీవిశ్వయోగి విశ్వంజి మహారాజ్ 82వ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని గూడూరు శ్రీగురుపీఠంలో గురువారం విశేషపూజలు,హోమాలు నిర్వహించడం జరుగుతుందని శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు బుధవారం తెలిపారు. శ్రీదత్తాత్రేయ మహాస్వామి శ్రీషిరిడి సాయిబాబా దేవాలయంలో విశేష పూజలు, శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజి మహరాజ్ పాదుక అభిషేకం, గురు పీఠంలో స్వామీజీ జన్మదిన సందర్భంగా శ్రీదత్తాత్రేయ స్వామి, షిరిడీ సాయి మూలమంత్రముతో యాగాలు, స్వామివారికి అభిషేక అర్చనలు, గణపతి శర్మ ఆధ్వర్యంలో ఆగమశాస్త్ర పండితుల సారథ్యంలో నిర్వహించబడనున్నాయి. స్వామివారి జన్మదిన వేడుకలకు హాజరయ్యే భక్తులందరికీ శ్రీగురుపీఠములో షిరిడి సాయి మందిరంలో మధ్యాహ్న హారతి, శ్రీ విశ్వ యోగి విశ్వంజీ మహారాజ్, పరమ గురువులందరికీ విశేష హారతి, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అభిషేకం, అష్టోత్తర అర్చన, హారతి కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలోని స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో హాజరై గురుదేవుల ఆశీస్సులు పొందాలని శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ తెలిపారు.





## కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ

నిజాంపేట, మార్చి 4 (జనం సాక్షి) : నిజాంపేట మండల విద్యాశాఖ అధికారిగా శ్రీనివాస్ రెడ్డి బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. నార్లాపూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డిని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు డీఈఓ విజయ పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన విద్యాధికారికి స్వాగతం తెలుపుతూ మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.

## ఎండిపోతున్న వరి పంట

– తగ్గుముఖం పట్టిన బోరు మోటార్లు



నిజాంపేట, మార్చి 4 (జనం సాక్షి) : వర్షాకాలం వర్షాలు సమృద్ధిగా కురవడం తో రైతన్నలు యాసంగి వరి పంట సమృద్ధిగా పండుతుందని ఆకాంక్షతో.. రైతులు వరి పంటలు వేశారు. ఈ మేరకు నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో గ్రామానికి చెందిన కోమ్మట రాజు అనే రైతు సుమారు మూడు ఎకరాలలో వరి పంటను పండించారు. ఎండ తీవ్రతకు బోరు మోటర్ తగ్గుముఖంపట్టడంతో వరి పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు మడులు పూర్తిగా ఎండిపోయాయని, తెలిపారు. దీనిపై స్పందించి నష్టాన్ని అందించాలని వేడుకుంటున్నారు.

## గుండారెడ్డిపల్లి బ్రాంచ్ పోస్టాఫీస్‌లో వివిధ సేవింగ్స్ స్కీములను సద్వినియోగం చేసుకోండి



కోహెడ మార్చి 04 (జనంసాక్షి): మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ భాను ప్రకాష్ గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇండియా పోస్ట్ ద్వారా పలు సేవింగ్స్ అలాగే బీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఆర్థిక భద్రతతో పాటు పొదుపు అలవాటు పెంపొందించుకోవడానికి ఈ స్కీములు ఉపయోగపడుతున్నాయని వీటిని మీరు సద్వినియోగం చేసుకొని భవిష్యత్ కు పునాది వేసుకోవాలన్నారు. బ్రాంచ్ పోస్టాఫీస్‌లో సేవింగ్స్ బ్యాంక్ ఖాతా, రికరింగ్ డిపాజిట్, సుకన్య సమృద్ధి అకౌంట్, టైమ్ డిపాజిట్, అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. చిన్న మొత్తాల నుంచి పెద్ద మొత్తాల వరకు ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా పెట్టుబడులు పెట్టవచ్చని తెలిపారు. అలాగే బీమా సేవలలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ప్రభుత్వ ఉద్యోగులు మరియు పట్టభద్రులకు, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ అందుబాటులో ఉన్నాయన్నారు. పోస్టాఫీస్‌లో స్పీడ్ పోస్టు, పార్సిల్ సేవలు, స్టాంపులు కూడా లభ్యమవుతున్నాయి. పోస్టాఫీస్ అనేది కేవలం లేఖల పంపిణీ కేంద్రం మాత్రమే కాకుండా, బ్యాంకింగ్ సేవలు -- డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, సేవింగ్స్ వంటి ఆర్థిక సేవలను అందించే కేంద్ర ప్రభుత్వ కార్యాలయం అని బ్రాంచ్ పోస్టుమాస్టర్ జి. భానుప్రకాశ్ తెలిపారు. గ్రామ ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# జహీరాబాద్‌లో 800 పైగా ఉద్యోగాలు

**- ఐటీఐ, డిప్లమా, ఇంటర్ అభ్యర్థులకు భారీ అవకాశం**

**మహేంద్రా ౘ మహేంద్రా ట్రాక్టర్స్ సంస్థ ప్రతినిధులతో కలిసి రిక్రూట్మెంట్ 2026**

**పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



సంగారెడ్డి టౌన్ మార్చి 4 (జనం సాక్షి)

తెలంగాణ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో మహేంద్ర ట్రాక్టర్స్ జహీరాబాద్‌లో 800 పైగా ఉద్యోగాలు -- ఐటీఐ, డిప్లమా, ఇంటర్ అభ్యర్థులకు భారీ అవకాశం .

డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డి ఈ ఈ టి ) ఆధ్వర్యంలో, రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ మహేంద్రా ౘ మహేంద్రా ట్రాక్టర్స్ , భారీ స్థాయి నియామకాలను చేపట్టింది.

జహీరాబాద్‌లోని తయారీ యూనిట్‌లో మొత్తం 800 పైగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది.

ఈ నియామకాలు ప్రత్యేకంగా ఇంటర్మీడియట్, ఐటీఐ మరియు డిప్లమా అర్హత కలిగిన అభ్యర్థులకు లభించనున్నాయి.

ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య , జి ఏం డి ఐ సి తుల్జానాయక్ , మహేంద్రా ౘ మహేంద్రా ట్రాక్టర్స్ సంస్థ ప్రతినిధులతో కలిసి రిక్రూట్మెంట్ 2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో మరిన్ని ఉద్యోగాలు సృష్టించేందుకు ఈ నియామకాలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని యువతకు ఇది ఎంతో మంచి అవకాశం అని , నిరుద్యోగ యువత తప్పక వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

జహీరాబాద్‌లోని మహేంద్ర ట్రాక్టర్స్ తయారీ యూనిట్ ఇటీవల ఉత్పత్తి విస్తరణలో భాగంగావివిధ విభాగాల్లో సిబ్బందిని నియమాకాపు ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది . ముఖ్యంగా ఐటీఐ ట్రేడ్స్, మెషినింగ్, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, వెల్డర్ వంటి సాంకేతిక విభాగాల్లో అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా డిప్లమా మరియు ఇంటర్మీడియట్ అభ్యర్థులకు క్వాలిటీ, లైన్ సపోర్ట్ వంటి విభాగాల్లో ఉద్యోగాలు లభించనున్నాయి. ఈ సందర్భముగా జి ఏం డి ఐ సి తుల్జానాయక్ మాట్లాడుతూ ... స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని, అభ్యర్థులు నేరుగా అధికారికంగా అందించిన పోర్టల్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా మాత్రమే నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నియామకాలు పూర్తిగా పారదర్శకంగా జరుగుతాయని తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ పోస్టర్‌లో అందించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగలరు. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులకు ఈ ప్రక్రియ సులభమే. అభ్యర్థులు తమ విద్యార్హతలు, వ్యక్తిగత వివరాలను నమోదు చేసిన వెంటనే, వారికి ఇంటర్వ్యూకు సంబంధించిన సమాచారం పంపబడుతుంది. మహేంద్రా ౘ మహేంద్రా ట్రాక్టర్స్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ... ఉద్యోగాలను కోరుకునే యువతకు ఇది అత్యంత అనుకూల అని అన్నారు . తయారీ పరిశ్రమలో కెరీర్ నిర్మించాలనుకునే వారికి మహేంద్ర ట్రాక్టర్స్ వంటి ప్రముఖ సంస్థలో పనిచేయడం మంచి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కె మహేంద్ర ౘ మహేంద్ర సంస్థ యాస్మిన్ హెచ్‌ఆర్ మేనేజర్,పి. వంశీధర్ రెడ్డి అదనపు కార్పొరేట్ రిలేషన్స్ డైరెక్టర్, డి ఈ ఈ టి హైదరాబాద్ శివ కృష్ణ- వైఎస్కే ఇన్ఫోటెక్, హైదరాబాద్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల ఘనంగా వీడ్కోలు



– ఆడి పాడిన పలువురు విద్యార్థులు

కోహెడ మార్చి 04 (జనంసాక్షి):- పది సంవత్సరాలపాటు ఒకే పాఠశాలలో చదివి 10వ తరగతి పూర్తి చేసుకుని వెళ్లిపోతున్న సందర్భ మును పురస్కరించుకొని బుధవారం శనిగరం ఉన్నత పాఠశాలలో 10వ,తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో విద్యార్థులు వారికి పాఠశాల పట్ల, ఉపాధ్యాయుల పట్ల ఉన్న మధురస్మృతులను గుర్తుచేసుకొని ఉద్వేగానికి గురయ్యారు. ఇన్ని సంవత్సరాలనుండి పాఠశాల లో చదువుకొని పాఠశాల ను వదిలి వెళుతున్న సందర్బంగా భావోద్వేగానికి గురయ్యారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి జీవితం అనేది ఒక మధురానుభూతి, విద్యార్థి పాఠశాల జీవితం భవిష్యత్తుకు పునాది వంటిదని దీనిని చక్కగా నిర్మించుకోవాలన్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ చక్కగా చదివి, పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి మీ తల్లిదండ్రులకు, మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎమ్.సరళ మాట్లాడుతూ విద్యార్థులంతా జీవితంలో ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం నేర్చుకోవాలని, మీకు చదువు చెప్పిన గురువుల పట్ల, తల్లిదండ్రుల పట్ల, పెద్దలపట్ల విధేయతను కలిగి ఉండాలని సూచిస్తూ, మీరు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్ పర్సన్ సిరికొండ శ్యామల, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేటి నుండి మల్లన్న కళ్యాణం

నిజాంపేట, మార్చి 4 (జనం సాక్షి): నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో గల శ్రీ మల్లికార్జున స్వామి, మేడలమ్మ, కేతమ్మల కళ్యాణ మహోత్సవం, పండగ బుధవారం నుంచి ఐదు రోజులపాటు ఘనంగా కొనసా గుతుందని యాదవ సంఘం సభ్యులు తెలిపారు. మొదటిరోజు గంగ బోనం, రెండవ రోజు గంపల ఊరేగింపు, మూడవరోజు స్వామివారి కళ్యాణం, అన్న దానం, అగ్నిగుండాలు, నాలుగో రోజు ఎల్లమ్మ, మునిరాజుల కళ్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



# సాన పట్టనిదే రాయి వజ్రంగా మారది




## చేర్యాల ఎంఈఓ బైర నరేందర్

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం ఎస్ఎస్‌సీ విద్యార్థుల వీడ్కోలు సమావేశం

చేర్యాల మార్చి 04, (జనంసాక్షి):సాన పట్టనిదే రాయి వజ్రంగా మారదని చేర్యాల మండల విద్యాశాఖ అధికారి బైర నరేందర్ అన్నారు. చేర్యాల పెద్దమ్మగడ్డ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం, ఎస్ఎస్సి విద్యార్థుల వీడుకోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిదె సురేష్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేర్యాల మున్సిపాలిటీ చైర్మన్ ముస్త్యాల అరుణ బాల నరసయ్య, విశిష్ట అతిథిగా మండల విద్యాశాఖ అధికారి బైర నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అరుణ బాల నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమకంటూ ఒక జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని,ఆ లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని, ఎన్ని కష్టాలు వచ్చినా లక్ష్యసాధనలో సఫలీకృతం కావాలన్నారు. ప్రస్తుతం మీకున్న లక్ష్యం ఎస్ఎస్సి లో 550 పై మార్కులు సంపాదించాలని అందుకు మా అందరి సహాయకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, జిల్లా విద్యాశాఖ అధికారిగా, జిల్లా కలెక్టర్ గా విద్యార్థులు ప్రవర్తించిన తీరు చాలా బాగుందని వారిలో ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులను చైర్మన్ ముస్త్యాల అరుణ బాల నర్సయ్య, మండల విద్యాశాఖ అధికారి నరేందర్ చేతుల మీదుగా అందించారు. మండల విద్యాశాఖ అధికారి నరేందర్ మాట్లాడుతూ.. సాన పట్టనిదే రాయి వజ్రంగా మారదని అందుకు ఉపాధ్యాయుల కృషితో పాటు విద్యార్థులు కూడా నిరంతరం కష్టపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.రాకేష్ రెడ్డి, పి.శ్రీకాంత్, నాగమణి, రాధిక, శ్రీనివాస్, కనకా రెడ్డి, గోవిందరాజు, నరసింహులు,కిషన్, జూనియర్ అసిస్టెంట్ జ్యోతి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే లక్ష్యంగా మండలానికి ఎమ్మెల్యే పెద్దపీట

## సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.80.5 లక్షల నిధులు మంజూరు



ఊర్కొండ మార్చి 4, (జనం సాక్షి)
అభివృద్ధి లక్ష్యంగా మండలానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారం మాజీ సర్పంచ్ నిఖిల్ రెడ్డి అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో మండలంలో పలు గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.80.5 లక్షల నిధులు మంజూరు చేయించారనీ. గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కి పెద్దపీట వేస్తున్నరాని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి మండల ప్రజలు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల పక్షాన అభినందనలు తెలిపారు.

# శ్రీ కవిత్రి మల్లమాంబ విగ్రహ ప్రతిష్ట భూమి పూజలో సర్పంచ్ మద్దిలేటి యాదవ్





శ్రీగంగాపూర్ మార్చి 4 జనం సాక్షి
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శాలి శాలివాహన కులస్తురాలైన శ్రీ ఆత్కూరి మల్లమాంబ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మద్దిలేటి యాదవ్, శ్రీరంగాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి గోవిందు, బిఆర్ఎస్ నాయకులు పృధ్విరాజ్, మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి, డి శ్రీనివాసులు, రామచందర్, శాలివాహన కమిటీ సభ్యులు సురేష్, తద్తితరులు పాల్గొన్నారు.

# కిస్తీలు చెల్లించలేదని ఇల్లుకు తాళం

## - కుటుంబ సభ్యులను గెంటివేసిన నివాస ఫైనాన్స్ సంస్థ



తూప్రాన్ మార్చి 4 (జనం సాక్షి):
ఆర్థిక ఇబ్బందులతో ఇంటి పై తీసుకున్న అప్పు కట్టకపోవడంతో మైక్రో ఫైనాన్స్ సంస్థ కుటుంబ సభ్యులను బయటకు గెంటేసి డబ్బులు ఇంటికి తాళం వేసిన సంఘటన మండలంలోని యావపూర్ గ్రామంలో చోటుచేసుకుంది బాధితులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని యావపూర్ గ్రామానికి చెందిన కొత్త స్వామి తన ఇంటిపై ఇద్దరు అన్నదమ్ముల పేరుతో మల్లేష్ స్వామి లు తూప్రాన్ లోని నివాస్ ఫైనాన్స్ సంస్థ నుండి పది లక్షలు అప్పుగా తీసుకున్నారు. తీసుకున్న సమయంలో కమిషన్ పేరిట 80 వేలు తీసుకున్నారని బాధితుడు స్వామి తెలిపారు. తీసుకున్న రెండుంలో నెలవారీకి స్త్రీలు ఆర్థిక ఇబ్బందులతో కట్టలేకపోయారని తెలిపారు నేను ఇంట్లో లేని టైం లో ఇంటికి వచ్చి కుటుంబీకులను బెదిరించి వెళ్లేవారు అని తెలిపారు. బుధవారం తెలుగు అర్థం 6 గంటలకు సుమారు 20 మంది ఇంటికి వచ్చి అప్పు కొంత కడతానని 80 వేలు ఇచ్చిన డబ్బులు వద్దంటూ ఇల్లు స్వాధీనం చేసుకుంటామంటూ ఉత్తమ కుటుంబ సభ్యులను ఇంట్లో నుంచి బయటికి గెంటి వేసి తాళాలు వేసుకున్నారు. తన కూతురు కుమారుడు ఆరోగ్యంతో మరణించారని కూతురు గర్భవతి అనారోగ్యంతో ఉందని కూతురు పెళ్లి చేయడంతో అప్పులపాలయ్యానని వాయిదా ఇవ్వాలని నివాస ఫైనాన్స్ సంస్థ కు చెందిన మనోహర్ కు తెలిపానని చెప్పారు. అయినా వినకుండా బుధవారం ఉదయం 6 గంటలకి 20 మందితో ఇంటికి వచ్చి తమ కుటుంబ సభ్యులను నానా బూతులు తిట్టు ఇంట్లో ఉన్న 80 వేలు తీసుకోకుండా తమ ను ఇంటి నుంచి గెంటి వేసి తాళం వేశారని తెలిపారు. ఆరు నెలల కుటుంబ సభ్యులు నుండి అనారోగ్యంతో ఉండడంతో కిస్తులు వాయిదా ఇవ్వాలని కోరిన అమ్మకు సంబంధం వేలు స్వాధీనం చేసుకుంటామంటూ తమను ఇంట్లో నుంచి తాళం వేసుకొని వెళ్లిపోయారని తెలిపారు. ఫైనాన్స సంస్థ పై తూప్రాన్ పోలికేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. డబ్బులు కడతానన్న తీసుకోకుండా డబ్బులు వద్దు ఇల్లు స్వాధీనం చేసుకుంటామంటూ తన ఇంట్లో నుంచి గడ్డివేసి తాళం వేసుకొని వెళ్లిపోయారని చెప్పారు ఫైనాన్స్ వారు వాయిదా ఇవ్వకుంటే ఆత్మహత్యే శరణ్యమని వారు తెలిపారు. ఫైనాన్స్ ఆగడా నుండి రక్షించాలని కోరుతున్నారు. ఇంటికి తాళం వేయడంతో తాము రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు.

# బైక్ అదుపుతప్పి మత్స్యకారుడు దుర్మరణం



రాజోలి, మార్చి 4 (జనంసాక్షి) : రాజోలి మండలంలోని తూర్పు గార్లపాడు సమీపంలో బైక్‌పై వస్తున్న తెలుగు వెంకటేష్ (58) అనే వ్యక్తి బైక్ అదుపుతప్పి కిందపడి మృతి చెందిన ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ గోకారి తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన తెలుగు వెంకటేష్ చేపల వేట చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం చేపలు విక్రయించేందుకు రాజోలి మార్కెట్ వెళ్లి స్వగ్రామానికి వచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి కిందపడటంతో తలకు బలమైన తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో బుధవారం ఉదయం మరణించినట్లు తెలిపారు. వెంకటేష్ చనిపోవడంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నింటాయి. మృతుడి భార్య పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎంపీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

## - ముఖ్యఅతిథిగా రాష్ట్ర నేత ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

ఊర్కొండ మార్చి 04, (జనం సాక్షి)
నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో నేడు అభివృద్ధి పనులకు చేపడుతున్నామని బిజెపి మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ అన్నారు. ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి గ్రామంలోనీ కాల్యాతండాలో ఎంపీ డీకే అరుణమ్మ నిధులు 10 లక్షల వ్యయంతో నేడు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని ఈ కార్యక్రమానికి కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు జిల్లా మండల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సందర్భంగా తెలియజేశారు.



# నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు



నారాయణపేట మార్చి 4(జనం సాక్షి): నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామం వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా పంచాయితీ పాలకవర్గం సర్పంచ్.పి.వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు చర్యలుతీసుకుంటున్నారు.అందులో భాగంగా బుధవా రం ప్రభుత్వ పాఠశాల,గ్రామంలోని వివిధ వార్డులలో నెలకొన్న నీటి సమస్యను తీర్చుటకై గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకటరెడ్డితో పాటు వార్డు మెంబర్లు రాజమూర్ అంజి,జుట్టు బాలకిష్టప్ప,బల్ల అనిల్ గ్రామంలో పాడైపో యిన చేతిపంపులు, మోటార్ల ను మరమ్మతు చేయించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల లో ఉన్నటువంటి చేతిపంపు బోరు పాడవడం వల్ల అక్కడు న్న విద్యార్థులకు నీళ్ల ఇబ్బం ది ఉండడంవల్ల బోరు బాగు చేయించి సమస్య పరిష్క రించారు. ముఖ్యంగా గత కొన్ని నెలల నుండి ఏడవ వార్డులో నీటి సమస్య ప్రధానంగా ఉండడం వలన వార్డు మెంబర్ రాజమూరు అంజి గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి కృషితో నూతన కనెక్షన్ ఇప్పించి నేటి సరఫరా అయ్యేటట్టు చేయడం జరిగింది.ఏడవ వార్డు సభ్య లు రాజమూర్ అంజి మాట్లాడుతూ తనపై నమ్మకంతో వార్డు సభ్యునిగా గెలిపించిన ప్రజలకొరకై అహర్నిశలు పని చేస్తానని,వార్డు అభివృద్ధి కొరకై గ్రామ సర్పంచ్ వార్డు సభ్యుల సహకారంతో ఎల్ల వేళల కృషి చేస్తానని, వార్డు లో నెలకొన్న వివిధ సమస్య లను ఒకొక్కటి పరిష్క రిస్తామని అన్నారు.అలాగే గ్రామంలో ఏ రకమైన సమ స్యలైనా సరే గ్రామ ప్రజల సహకారంతో అందరం కలిసికట్టుగా పనిచేసి అప్పిరెడ్డిపల్లి గ్రామ అభి వృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ బొంబాయి అంజిలమ్మ హనుమంతు,వార్డు సభ్యులు రాజమూర్ అంజి, జుట్టు బాలకిష్టప్ప,బల్ల అనిల్ అన్నారు.



## షాట్ పుట్‌లో రాగుల రఘుకు మొదటి స్థానం

కోహెడ మార్చి 04:( జనంసాక్షి ):- ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్స వంలో హుస్నాబాద్ మినీ స్టేడియంలో జరిగుచున్న అసెంబ్లీ క్రీడలలో భాగంగా బుధవారం షార్ట్ పుట్ లో కోహెడ మండల కేంద్రానికి చెందిన రాగుల రఘు 11.98మీటర్ మొదటి స్థానం సాధించారు. అలాగే మడద గ్రామం నుండి సి హెచ్ మహేష్ 11.50మీటర్ రెండవ స్థానంలో గెలిచారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షుడు, అసెంబ్లీ కోఆర్డినేటర్ బొమ్మగాని సతీష్, పిడి సత్యనారాయణ, హుస్నాబాద్ టౌన్ కోఆర్డినేటర్ రాయికుంట చందు, తీగలకుంటపల్లి ఉపసర్పంచ్ రాగుల మహేష్,రమణ రెడ్డి, రంజిత్, వేణు, అజయ్ అలాగే క్రీడాకారులు పాల్గొన్నారు.

# మెదక్‌లో గాంధీ విగ్రహానికి అవమానం

మెదక్, మార్చి 4 (జనం సాక్షి):

మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు పెడపుసిన ఘటన చోటుచేసుకుంది.

ఈ సందర్భంగా రాందాస్ చౌరస్తా వద్దకు చేరుకున్న మున్సిపల్ మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ కార్యకర్తలు తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ పరిణామంపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రోడ్డుపై నల్ల కండువాలు కట్టు కొని రాస్తారోకో నిర్వహించి అనంతరం గాంధీ విగ్రహాన్ని మంచినీటితో శుభ్రపరిచి పూలమాల తో సత్కరించడం జరిగింది ఈ విషయంపై టౌన్ సిఐ మహేష్ కుమార్ వివరణ కోరగా సిసి పురేజీ చూసి ఎంతటి వారైనా ఉపేక్షించే లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు ఒక మతి స్థితం లేని మనిషి( పిచ్చివాళ్లు ) చేసి ఉంటారని భావిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగ రాధిక భూపతి రాజ్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ కాంగ్రెస్ నాయకులు మేడం బాలకృష్ణ బిజెపి పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ వివిధ రాజకీయ నాయకులు కుల సంఘాలు, కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీస్ విధుల్లోనూ, క్రీడా రంగంలోనూ మెరుస్తున్న సాయి



**జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం -- నగదు ప్రోత్సాహకం అందజేత**

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 4 (జనం సాక్షి ): జాతీయ స్థాయి క్రికెట్ క్రీడాకారుడైన కానిస్టేబుల్ సాయి కుమార్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. క్రీడా రంగంలో ఆయన సాధించిన విజయాలను గుర్తించి అభినందించారు.తిరుపతిలో ఇటీవల నిర్వహించిన సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో సాయి అద్భుత ప్రదర్శనతో జట్టును సెమీ ఫైనల్ వరకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎలైట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్‌లో తెలంగాణ పోలీస్ క్రికెట్ జట్టు విజేతగా నిలవడంలోనూ ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఈ విజయాలతో జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చారని ఎస్పీ ప్రశంసించారు.

విధి నిర్వహణతో పాటు క్రీడా రంగంలోనూ రాణిస్తూ యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తున్న సాయి, నిరుపేద విద్యార్థులకు ఉద్యోగ మార్గదర్శకత్వం అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, సీసీ రాజేందర్ పాల్గొన్నారు.

# లింగంపల్లి పాఠశాలకు కలర్ ప్రింటర్ బహుకరణ

**ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించండి**

**పాలిటెక్నీకల్ లైబ్రరీయన్ గోవింద్ రావు**





రేగోడ్,మార్చి04(జనంసాక్షి): రేగోడ్ మండల పరిధిలోని టీ.లింగంపల్లి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలకు కలర్ ప్రిటర్ ను మాజీ సర్పంచ్ దొండి రావు తనయులు సాఫ్ట్ వేర్ శాంరాయినోళ్ళ వైశాలి - పాలిటెక్నీకల్ లైబ్రరీయన్ గోవింద్ రావు,విజన్ ఆంధ్ర అందోల్ నియోజకవర్గం జర్నలిస్ట్ సంతోష్ రావు బ్రదర్స్ పాఠశాల ఉపాధ్యాయులు దినకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా గోవింద్ రావు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోదిస్తారని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చేరిపించాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణతో ఉండేవిదంగా చూడాలని అన్నారు. గ్రామంలోని విద్యావంతులు చదువుకునే వారిని ప్రోత్సహం అందించాలని అన్నారు. అనంతరం పాఠశాల బృందం వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో శివాజీ రావు, జైపాల్ రెడ్డి,సుభాష్ రావు,ఓసిం,లింగప్ప,చంద్రయ్య,అయ్యుబ్,అమృత్ రావు,దత్తురావు,అంజి,ఆమెర్,మల్లేశం, బస్వరాజ్,మైపాల్, దావీద్, శాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

– ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట మార్చి 4(జనం సాక్షి): జిల్లాలో మైనర్‌లు వాహనా లు నడపడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ కృష్ణ చైతన్య హెచ్చరించారు.మైనర్లు వాహ నాలు నడిపితే రోడ్డు ప్రమాదా లు జరుగుతాయని, మైనర్లు వాహనాలు నడుపుతూ త్రిబుల్ రైడింగ్ నేపథ్యంలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపా రు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 18 సంవత్స రాలు నిండక ముందే ద్విచక్ర వాహనాలు లేదా నాలుగు చక్రాల వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. మైనర్‌లు వాహనా లు నడిపితే కేవలం వారిపైనే కాకుండా తల్లిదండ్రులు,వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ పొందడంపై నిర్దిష్ట కాలం పాటు అనర్హత విధించబ డుతుంది.యువత తాత్కా లిక ఉత్సాహంతో, సరైన అనుభవం లేకుండా వాహ నాలు నడపడం, త్రిబుల్ రైడింగ్ లో రాష్ గా వాహ నాలు నడపడం వల్ల ప్రాణ నష్టం, తీవ్ర గాయాలు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమా లను కచ్చితంగా పాటించా లని సూచించారు. తల్లి దండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మైనర్ డ్రైవింగ్‌ను ప్రోత్స హించకూడదని విజ్ఞప్తి చేశారు.పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు కూడా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి తనిఖీలు చేపడతామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య స్పష్టం చేశారు.